తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
29 మే 2024
సంపుటి : 01
సంచిక : 361
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# తెలంగాణ అంటేనే త్యాగాలు,పోరాటాలు

- ఇక్కడ రాచరిక వ్యవస్థకు తావు లేనేలేదు
- తెలంగాణ పోరాటం స్ఫురించేలా చిహ్నం
- రాష్ట్రగీతం రూపకల్పన బాధ్యతలు అందెశ్రీకి అప్పగింత
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి



తరంగాలు-న్యూఢిల్లీ,

తెలంగాణలో రాచరిక వ్యవస్థకు తావులేదని, తెలంగాణ అంటే త్యాగాలు, పోరాటాలని, తెలంగాణ పోరాటాలు, చిహ్నాలు, తెలంగాణ తల్లి, గీతం స్ఫురించేలా తెలంగాణ చిహ్నం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం రూపకల్పన బాధ్యతలు కవి అందెశ్రీకి ఇచ్చామని, అందెశ్రీ ఎవరిని ఎంచుకుని గేయ రూపకల్పన చేస్తారనేది ఆయన ఇష్టమన్నారు.

-మిగతా 2 లో



## కోర్టులంటే తృణమూల్‌కు లెక్కలేదు

- తీర్పులను కూడా వక్రీకరిస్తున్నారు
- తీర్పులను అమలు చేసేది లేదని బెదిరింపులు
- అవినీతి రహిత పాలన తట్టుకోలేకపోతున్న విపక్షాలు
- బెంగాల్,జార్ఖండ్ ప్రచారంలో ప్రధాని మోడీ

తరంగాలు- కోల్‌కతా,

తృణమూల్‌కు న్యాయస్థానాలంటే లెక్కలేదని, కోర్టు తీర్పులను ఖాతరు చేయడం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. పశ్చిమబెంగాల్‌లోని జాదవ్‌పూర్, బారాసత్‌లో మంగళవారంనాడు సుడిగాలి ప్రచారంలో తృణమూల్ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. కోర్టుల తీర్పులను అమలు చేసేది లేదని టీఎంసీ చెబుతుండటంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమకు అనూకూలంగా తీర్పులు ఇవ్వని న్యాయమూర్తులపై గూండాలను సైతం ఉసిగొలుపుతారా? అని ప్రశ్నించారు.పశ్చిమబెంగాల్‌లో 2010 నుంచి వివిధ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఓబీసీ స్టాటస్‌ను కోల్‌కతా హైకోర్టు ఇటీవల తోసిపుచ్చింది. ఈ తీర్పును మమతా బెనర్జీ తప్పుపట్టారు. తీర్పు తమకు ఆమోదయోగ్యం కాదన్నారు. కోర్టు తీర్పుపై బీజేపీ ప్రభావం కనిపిస్తోందని ఆరోపించారు.

2010 తర్వాత మంజూరు చేసిన ఈబీసీ సర్టిఫికెట్లు చెల్లవంటూ కోల్‌కతా హైకోర్టు తీర్పు ఆమోదయోగ్యం కాదని టీఎంసీ ప్రకటించడం తనకు దిగ్భ్రాం÷-రతి కలిగించిందని ఎన్నికల ప్రచార సభలో మోదీ చెప్పారు. తమ మోసాలు, అబద్దాలు బహిర్గతం కావడం

-మిగతా 2 లో



## ప్రజాభవన్‌ను పేల్చేస్తాం

- ఆకతాయిల బెదరింపు కాల్‌గా గుర్తింపు

తరంగాలు-హైదరాబాద్,

హైదరాబాద్ బేగంపేటలోని ప్రజాభవన్‌కు బాంబు బెదిరింపు కాల్ కలకలం రేపింది. కాసేపట్లో ప్రజా భవన్ పేలిపోతుందంటూ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు మంగళవారం ఓ దుండగుడు ఫోన్ చేసి బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. ప్రజాభవన్‌లో ఎక్కడా బాంబు

-మిగతా 2 లో



## రైతులపై పోలీసులు లాఠీ చార్జ్

- ఆదిలాబాద్‌లో విత్తన దుకాణాల వద్ద స్వల్ప ఉద్రిక్తత
- విత్తనాల కోసం బారులు తీరిన రైతులు
- రైతులు పెద్దఎత్తున తరలిరావడంతో తోపులాట
- రైతులపై పోలీసులు లాఠీచార్జ్ జరపలేదు: జిల్లా ఎస్పీ
- లాఠీచార్జ్‌పై హరీశ్‌రావు ఆగ్రహం
- పలు జిల్లాల్లో విత్తనాలకోసం రైతన్న కష్టాలు..
- ఆగ్రో షాపుల ముందు పడిగాపులు

తరంగాలు-ఆదిలాబాద్,

కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నదాతల కష్టాలు అన్నిఇన్నీ కావు. సాగుకు నీరు లేక పంటలు ఎండిపోయాయి. పండిన ధాన్యం అమ్ముకుందామంటే మద్దతు ధర లేదు.చివరకు ఖరీఫ్ సీజన్ కోసం విత్తనాలు కొందామంటే అవి కూడా అందుబాటులో లేవు. విత్తనాల కోసం బారులు తీరాల్సిన పరిస్థితి ఏర్పడింది. బారులు తీరిన రైతులపై పోలీసులు లాఠీలు ఝులిపించారు. ఈ ఘటనపై ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం స్పందించారు. ఆదిలాబాద్ లో పత్తి విత్తనాల కొనుగోలు కోసం దుకాణాల వద్దకు వచ్చిన రైతులను పోలీసులు అడ్డుకున్నారని, చదరగొట్టారన్నది అవాస్తవం

-మిగతా 2 లో

# పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ పాలన



- జయజయహే తెలంగాణ గీతం గురించి తెలుసా
- రాముద్రలో మార్పులపై మండిపడ్డ కెటిఆర్

తరంగాలు-హైదరాబాద్,

తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరు పిచ్చోడి చేతిలోరాయిలా తయారయ్యిందని, రేవంత్ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే రాష్ట్ర గేయంలో మార్పులకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టగా, తాజాగా రాష్ట్ర రాజముద్రపై సైతం మార్పులు చేపడుతుండటంతో మాజీ మంత్రి కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పిచ్చోడి చేతిలో రాయిలాగా రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన ఉందంటూ కాంగ్రెస్ సర్కార్ పై విమర్శలు గుప్పించారు. ప్రముఖ కళాకారుడు అలె లక్ష్మణ్ రూపొందించిన రాష్ట్ర రాజముద్రలో తెలంగాణ చరిత్రకి, సాంస్కృతిక వారసత్వానికి, గంగా- జమునా తహజీబుకి ప్రతీకలుగా కాకతీయ తోరణం, చార్మినార్ ఉండటం.. రాచరిక పోకడనట అంటూ అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతంలో మాత్రం రాజముద్రలో ఉన్న చార్మినార్ గురించి 'గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే చార్మినార్'

-మిగతా 2 లో



## కేజ్రీవాల్‌కు సుప్రీం షాక్

- బెయిల్ పొడిగింపు అభ్యర్థన తిరస్కరణ

న్యూఢిల్లీ,

ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. తనకు మరో వారం రోజులపాటు మధ్యంతర బెయిల్ గడువు పొడిగించాలని కేజ్రివాల్ పెట్టుకొన్నఅత్యవసర పిటిషన్‌ను సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ తోసిపుచ్చింది. జస్టిస్ జేకే మహేశ్వరి, కేవీ

-మిగతా 2 లో



## యువకుడి బరితెగింపు

- స్కానింగ్ కు వచ్చే మహిళలపై వికృత చేష్టలు
- న్యూడ్ ఫోటోలతో ఆపరేటర్ బెదిరింపు
- తన మాట వినకుంటే సోషల్ మీడియాలోకి ఫోటోలు
- బాధిత మహిళ పోలీసుకు ఫిర్యాదు
- రంగంలోకి దిగిన పోలీసులు, కేసు నమోదు

2 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# తెలంగాణ అంటేనే త్యాగాలు, పోరాటాలు

(మొదటి తరువాయి)
ఏ సంగీత దర్శకుడిని పెట్టి గేయ రూపకల్పన చేయాలనేది తనపనికాదన్నారు. రాష్ట్ర గేయ రూపకల్పన బాధ్యత అంతా అందెశ్రీ దేనని, తెలంగాణ చిహ్నా రూపకల్పన నిజామాబాద్ వ్యక్తికి ఇచ్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మంగళవారం మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. మేడిగడ్డ ప్రాజెక్టు వెన్నెముక ఇరిగిందని తాను ముందే చెప్పానని, గత ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి విడిచిందని, సముద్రంలో పోసిన నీళ్లకు కరెంట్ బిల్లు కట్టమని చెప్పారు. ఎన్నికల కోడ్ రాష్ట్రంలో ఉన్నందున ఫోన్ టాపింగ్‌పై సమీక్ష జరపలేదన్నారు. ఫోన్ టాపింగ్ అంశం అధికారులు చూసుకుంటు న్నారని, దానితో తనకు ఎలాంటి సంబంధం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హార్డ్ డిస్కులను ధ్వంసం చేశారని, అన్నింటిపై సీబీఐ విచారణ అడిగే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు ఫోన్ టాపింగ్‌పై సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తాను ఫోన్ ట్యాపింగ్ చేయించడం లేదని, అలాంటి పనులు చేయనని స్పష్టం చేశారు. బ్యాకప్ డేటాకు సంబంధించిన హార్డ్ డిస్కులు ఫామ్ హౌస్‌లో ఉన్నాయో.. ఇంకా ఎక్కడ ఉన్నాయో విచారణ అధికారులు తేల్చాలని ముఖ్యమంత్రి అన్నారు. ఃూష్ట్రంలో విద్యుత్ సమస్య, కోతలు లేవని, కొన్ని చోట్ల వర్షాల కారణంగా సదుపాయాలలో అవంతరాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పక్క రాష్ట్రంలో పోలీసు అధికారులందరినీ కూడా ఎన్నికల సమయంలో ట్రాన్స్ఫర్ చేశారని, తెలంగాణలో ఎలాంటి ట్రాన్స్ఫర్‌లు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయన్నారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు ఎలాంటి ఆరోపణలు చేయకుండా ఎన్నికలు జరిగాయని, స్వేచ్ఛాయుత వాతావరణంలో రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించామన్నారు. ఎక్కడ కూడా అధికార దుర్వినియోగం చేశామని ప్రతిపక్షాలు సైతం ఆరోపణలు చేయలేదన్నారు. కాగా ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ అవతరణ దినోత్సవం కార్యక్రమానికి హాజరుకావాలని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీకి ఆహ్వానం పంపించారు. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు కొనసాగుతుందన్నారు. ఈ కేసుపై ఇంకా ఎలాంటి రివ్యూ చేయలేదన్నారు. ఇటు మేడిగడ్డపై జ్యుడీషియల్ విచారణ నివేదిక తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే చాలా విషయాలు చర్చించేది ఉందని చెప్పారు. కాళేశ్వరం కరెంటు బిల్లులు అన్ని సముద్రం లో వదిలిన నీళ్లల్లాంటివని విమర్శించారు. 52 టీఎంసీల నీళ్లు సముద్రం పాలు అయ్యాయని చెప్పారు.తెలంగాణ లో ఎన్నికలు పారదర్శకంగా జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆత్మ, ఉద్యమ స్ఫూర్తి, ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా రాష్ట్ర అధికారిక చిహ్నాం తయారవుతోందన్నారు. అధికారిక చిహ్నాంపై చిత్రకారులు రుద్ర రాజేశంతో సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఆయన నివాసంలో చర్చించారు. ఈ సందర్భంగా పలు నమూనాలను ఆయన పరిశీలించారు. తుది నమూనా ఎలా రావాలన్న అంశంపై సూచనలు చేశారు.

# పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ పాలన

(మొదటి తరువాయి)
అని పాడుకోవాలి అంటూ కేటీఆర్ సెటైర్లు వేశారు. 'కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప' అని అదే రాచరిక పరిపాలన గురించి ప్రస్తుతించాలి ! అసలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గాని, ఆయన మంత్రి వర్గంలో ఒక్కరికైనా రాష్ట్రగీతంలో ఏమున్నదో తెలుసా ? అని సోషల్ మీడియా వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. ఇదేం రెండునాల్కల వైఖరి..! ఇదెక్కడి మూర్ఖపు ఆలోచన అంటూనే కాకతీయ కళాతోరణంపై ఎందుకంత కోపం.. చార్మినార్ చిహ్నాంపై ఎందుకంత చిరాకు అని కేటీఆర్ ప్రశ్నించారు. అవి రాచరికపు గుర్తులు కాదు.. వెయ్యేళ్ల సాంస్కృతిక వైభవానికి చిహ్నాలు అని, వెలకట్టలేని తెలంగాణ అస్తిత్వానికి నిలువెత్తు ప్రతీకలు అని కేటీఆర్ పేర్కొన్నారు. జయజయహే తెలంగాణ గీతంలో ఏముందో తెలుసా ? కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప అని, గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే ఈ చార్మినార్ చిహ్నాం. అధికారిక గీతంలో కీర్తించి.. అధికారిక చిహ్నాంలో మాత్రం అవమానిస్తారా..? రెండు నాల్కల ధోరణి ఏంటని ప్రశ్నించారు. చార్మినార్ అంటే ఒక కట్టడం కాదు.. విశ్వనగరం హైదరాబాద్ కు ఐకాన్ అన్నారు. కాకతీయ కళాతోరణం అంటే ఒక నిర్మాణం కాదు.. సిరిసంపదలతో వెలుగొందిన ఈ నేలకు నిలువెత్తు సంతకం కానీ.. వాటిని రాష్ట్ర అధికారిక చిహ్నాం నుంచి తొలగించడం అంటే.. తెలంగాణ చరిత్రను చెరిపేయడమే అని, 4 కోట్ల తెలంగాణ ప్రజల గుండెలను గాయపరచడమే అని కేటీఆర్ రాసుకొచ్చారు. కర్ణాటక అధికారిక చిహ్నాంలోనూ రాచరికరపు గుర్తులు ఉంటే.. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని తొలగిస్తుందా చెప్పండి. భారత జాతీయ చిహ్నాంలో అశోకుడి స్థూపం నుంచి స్వీకరించిన 3 సింహాలు ఉన్నాయి.. జాతీయ పతాకంలో ధర్మచక్రం ఉందని, వాటిని ఏం చేయాలనుకుంటున్నారో చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. కాకతీయుల కాలంలో నిర్మించిన చెరువులనూ పూడ్చేస్తారా ? అసెంబ్లీని కూల్చేస్తారా ? నేడు తెలంగాణ గుర్తులు మారుస్తామంటున్నారు.. రేపు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సరిహద్దులూ చెరిపేస్తారా అని ఎక్స్ లో కేటీఆర్ ట్వీట్ చేశారు. గత పదేళ్లుగా తెలంగాణ ప్రభుత్వ అధికారిక చిహ్నాంపై యావత్ రాష్ట్ర ప్రజల ఆమోదం ఉంది. సబ్బండ వర్ణాల మనసు గెలుచుకున్న సంతకం సైతం ఉందన్నారు. కానీ నేడు రాజకీయ ఆనవాళ్లను తొలగించాలన్న కక్షతో తెలంగాణ అధికారిక చిహ్నాన్ని చెరిపేస్తే సహించేది లేదని కేటీఆర్ హెచ్చరించారు. ఓరుగల్లు సాక్షిగా... మీ సంకుచిత నిర్ణయాలపై సమరశంఖం పూరించి, తెలంగాణ ప్రజల్ని ఏకం చేసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరికలు పంపారు.

# రైతులపై పోలీసులు లాఠీ చార్జ్

(మొదటి తరువాయి)
అని అన్నారు. రైతుల బాగు కోసం ఎటువంటి అపాయం జరగకుండా, వారి క్షేమం కోసం సదుద్దేశంతో రైతులందరినీ ఒక క్రమబద్ధీకరణతో వరుస క్రమంలో ఏర్పాటు చేయడం కోసం పోలీసు సిబ్బంది బందోబస్తు విధులను నిర్వర్తిస్తుంటారని గ్రహించాలని ఎస్పీ తెలిపారు. దుకాణాల్లోకి దూసుకెల్లకుండా ప్రశాంతంగా రైతులను క్రమబద్ధీకరణలో వరుస క్రమంలో విత్తనాలను సేకరించి తిరిగి వెళుతున్నారని గ్రహించాలన్నారు. ఎటువంటి ఆందోళనకర పరిస్థితులు ఆదిలాబాద్ లో ఏర్పడలేదని.. రైతులతో తీవ్ర వాగ్వాదం, తోపులాట అనేది జరగలేదన్నారు. పోలీసులు ఏ ఒక్క రైతుపై కూడా లాఠీచార్జ్ చేయడం జరగలేదని పేర్కొన్నారు. ఇలాంటి ఆందోళనకర అవాస్తవమైన, వార్తలను ప్రచురించి ప్రశాంతమైన రైతులకు ఇబ్బందికర పరిస్థితిని తీసుకురాకూడదని తెలిపారు. అవాస్తవమైన వార్తలను, ట్రోలింగ్ లను ప్రచురించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పత్తి విత్తనాల కోసం రైతులు పడే ఇబ్బందులపై మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్?సాగర్ రావ్ స్పందించారు. పత్తి విత్తనాల కోసం వచ్చిన రైతుల పైన ఎలాంటి లాఠీ ఛార్జ్ జరగలేదన్నారు. విత్తనాల కోసం భారీగా రైతులు తరలి వచ్చింది వాస్తవమేనని.. రైతులు అధైర్య పడవద్దు.. ప్రతీ రైతుకు కావాల్సిన విత్తనాలను అందిస్తామని తెలిపారు. రైతుల పక్షాన నిలిచే పార్టీ కాంగ్రెస్ ఒక్కటేనని అన్నారు. ప్రతీ రైతుకు పత్తి గింజలు అందిస్తామని.. రైతులపై లాఠీ ఛార్జ్ అంటూ కావాలని బీఆర్ఎస్, బీజేపీ నేతలు చేస్తున్న ప్రచారం మాత్రమేనని ఆరోపించారు. విత్తనాల కోసం ఆందోళన పడాల్సిన పనిలేదు.. అందుబాటులో ఉన్నాయని ప్రేమ్?సాగర్ రావ్ తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది అన్నదాతలకు కష్టాలు మొదలయ్యాయి. సాగుకు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి. పండిన ధాన్యం అమ్ముకుందామంటే మద్దతు ధర లేదు. చివరకు ఖరీఫ్ సీజన్ కోసం విత్తనాలు కొందామంటే అవి కూడా అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విత్తనాల కోసం బారులు తీరాల్సిన పరిస్థితి ఏర్పడింది. బారులు తీరిన రైతులపై పోలీసులు లాఠీ ఛార్జీ చేశారు. ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తెస్తానన్న మార్పు ఇదేనా..? ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పత్తి విత్తనాల కోసం బారులు తీరిన రైతులపై పోలీసులు లాఠీలు ఝులిపించడం దారుణం, అత్యంత బాధాకరం. సాగునీరు, కరెంటు మాత్రమే కాదు.. విత్తనాలు కూడా రైతులకు అందించలేని స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం చేరుకుంది.

# యువకుడి బరితెగింపు

**-నిజామాబాద్ జిల్లా యువకుడి బరితెగింపు**
**-స్కానింగ్ కు వచ్చే మహిళలపై వికృత చేష్టలు**
**-న్యూడ్ ఫోటోలతో ఆపరేటర్ బెదిరింపు**
**-తన మాట వినకుంటే సోషల్ మీడియాలోకి ఫోటోలు**
**-బాధిత మహిళ పోలీసుకు ఫిర్యాదు**
**-రంగంలోకి దిగిన పోలీసులు, కేసు నమోదు**

తరంగాలు-నిజామాబాద్,
నిజామాబాద్ జిల్లా అయ్యప్ప స్కానింగ్ సెంటర్ ఆపరేటర్ బరి తెగించారు. స్కానింగ్ సెంటర్ కు వచ్చే మహిళలపై వికృత చేష్టలు చేయడం మొదలు పెట్టాడు. స్కానింగ్ కు వచ్చే మహిళలు, యువతుల న్యూడ్ ఫోటోలు, వీడియోలను వారి తెలియకుండా చిత్రీకరించేవాడు. అతని కామానికి పసిగట్టలేని మహిళలు, యువతులు స్కానింగ్ చేస్తున్నాడు అనుకునేవారు. డాక్టర్ స్కానింగ్ రాసాడు.. స్కానింగ్ సెంటర్ కు వెళ్లామా.. తీసుకున్నామా.. వైద్యుడి దగ్గర చెకప్ చేయించుకుని మందులు తీసుకుందామా.. అనే అలోచనలోనే ఉంటారు. అలాంటి వారిని టార్గెట్ చేసి, స్కానింగ్ సెంటర్ ఆపరేటర్ తన వికృత బుద్ధిని చూపించుకున్నాడు. యువతుల, మహిళల న్యూడ్ ఫోటోలు తీసి వారికి చూపించడం మొదలు పెట్టాడు. దీంతో భయంతో మహిళలు అతని వద్దకు వెళ్లేవారిపై తన కామాన్ని తీర్చుకునేవాడు. అలా కొద్దిరోజులుగా తన వ్యవహారం కొనసాగించాడు.తన మాట వినకుంటే వారి సోషల్ మీడియా లో వైరల్ గా ఫోటోలు పెట్టి ఇంకా వీడియోలు కూడా వున్నాయంటూ బెదిరించేవాడు. అయితే ఓ మహిళకు ఫోన్ ఇతని వద్దనుంచి ఫోన్ కాల్ వచ్చింది. నీ ఫోన్ చెక్ చేస్కో అంటూ మాట్లాడాడు. తన ఫోన్ చెక్ చేసుకున్న మహిళ షాక్ కు గురైంది. తన న్యూడ్ ఫోటోలు రావడంతో భయాందోళనకు గురైంది. అయితే మళ్లీ స్కానింగ్ సెంటర్ ఆపరేటర్ నుంచి కాల్ రావడం ఆమెను తను చెప్పినట్లు చేయాలని బెదిరించాడు. ఈ విషయం ఎవరికి చెప్పకూడదని చెప్తే వీడియోలు కూడా బయట పెడతానని చెప్పాడు. అయితే బాధిత మహిళ పోలీసుకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఫోటోలు వైరల్ గా మారడంతో న్యూడ్ ఫోటో ల చిత్రీకరణ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయ్యప్ప స్కానింగ్ సెంటర్ కు నోటీసు లు జారీ చేశారు.

# కోర్టులంటే తృణమూల్‌కు లెక్కలేదు

(మొదటి తరువాయి)
టీఎంసీకి ఇష్టం ఉండదని, న్యాయవ్యవస్థ పట్ల, రాజ్యాంగం పట్ల వారికి విశ్వాసం లేదా? అని ప్రశ్నించారు. తమ మోసాలు బయటపెట్టిన న్యాయమూర్తులపై కూడా గూండాలను ఉసిగొల్పుతారా అనేది తాను తెలుసుకోవాలనుకుంటున్నానని అన్నారు. కేవలం తమ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకే రామకృష్ణ మిషన్, భారత్ సేవాశ్రమ్ సంఘ్ సాధువులకు వ్యతిరేకంగా మమతా బెనర్జీ ఇటీవల కామెంట్లు చేశారని మోదీ తప్పుపట్టారు. పశ్చిమబెంగాల్‌లో పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏ) అమలు చేసేది లేదని మమత చెబుతున్నారని, అయితే సీఏఏ అమలును ఎవరూ ఆపలేరని, చట్టానికి ప్రజల నుంచి అసాధారణమైన మద్దతు ఉందని చెప్పారు. సీఏఏ అనేది ప్రజలకు పౌరసత్వం ఇచ్చే చట్టమే కానీ, ఊడలాక్కునే చట్టం కాదన్నారు. కేవలం ఓటు బ్యాంకు కోసం సీఏఏపై టీఎంసీ తప్పుడు సమాచారం ప్రచారం చేస్తూ ప్రజలను భయపెడుతోందని వివరించారు. ఇకపోతే అవినీతిరహిత పాలన అందిస్తున్నందుకు ప్రతిపక్ష నేతలు తనపై కోపం పెంచుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. దేశంలో మళ్లీ అవినీతి రాజ్యం తెచ్చేందుకు తనను ప్రధాని పదవి నుంచి దింపేయాలని కుట్రలు పన్నుతున్నట్లు మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం జార్ఖండ్‌లోని దుమ్కాలో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. 'జార్ఖండ్ లోని జేఏఎం ప్రభుత్వం అనేక కుంభకోణాలు చేసి డబ్బు సమకూర్చుకుంటోంది. జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీబహిరంగంగా నన్ను బెదిరిస్తున్నాయి. మోదీని తొలగించి మళ్లీ స్కాంలు చేయాలనుకుంటున్నారు. జేఎంఎం, కాంగ్రెస్‌లు జార్ఖండ్‌ను అన్ని విధాలుగా లూటీ చేస్తున్నాయి. ఇక్కడ చాలా అందమైన పర్వతాలు ఉన్నాయి. కానీ జార్ఖండ్‌లో బయటపడుతున్న నోట్ల పర్వతాల గురించే దేశం మాట్లాడుతోంది. జేఎంఎం, కాంగ్రెస్ వ్యక్తుల ఇళ్లల్లో నోట్లకట్టలు పట్టుబడుతున్నాయి. ఇంత డబ్బు మద్యం కుంభకోణం నుంచి, టెండర్ స్కాం నుంచి, మైనింగ్ స్కాం నుంచి వస్తోంది.

# ప్రజాభవన్‌ను పేల్చేస్తాం

(మొదటి తరువాయి)
దొరకకపోవడంతో అది ఫేక్ కాల్‌గా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఫోన్ చేసిన వ్యక్తిని పట్టుకునేందుకు గాలింపు చేపట్టారు. చివరికి ఆ కాల్ ఆకతాయిల పనిగా గుర్తించారు. ఫేక్ ఫోన్ కాల్‌పై మంత్రి సీతక్క స్పందించారు. తాము ప్రజలకు స్వేచ్ఛగా ప్రజాభవన్‌లోకి వచ్చే అవకాశం ఇస్తే ఇలాంటివి జరుగుతున్నాయన్నారు. ఎవరైనా రావొచ్చని తాము ప్రజాభవన్ గేట్లు ఓపెన్ చేసి పెడుతున్నామని అన్నారు. కొందరు కావాలనే ఇలాంటి కాల్స్ చేసినట్లు వెల్లడించారు. ప్రజలు తాము కష్టాలను చెప్పుకునేందుకు ప్రజాభవన్‌లోకి అందర్నీ అనుమతిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం చెకింగ్ జరుగుతోందని.. వాస్తవాలు తెలుస్తాయని సీతక్క వ్యాఖ్యానించారు.

# కేజ్రీవాల్‌కు సుప్రీం షాక్

(మొదటి తరువాయి)
విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం.. కేజ్రీవాల్ పిటిషన్‌ను పరిశీలించి ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ పిటిషన్‌పై తదుపరి ఆదేశాల కోసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్‌కు పంపుతున్నట్లు వెకేషన్ బెంచ్ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. మద్యం కుంభకోణం కేసులో మని లాండరింగ్ వ్యవహారంలో సీఎం కేజ్రీవాల్‌ను ఈ ఏడాది మే 21వ తేదీన ఈడీ అరెస్ట్ చేసింది. అనంతరం ఆయన తీహాడ్ జైలుకు తరలించింది. అయితే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తన పార్టీ తరఫున ప్రచారం నిర్వహించు కోవాలంటూ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ నేపథ్యంలో మే 10వ తేదీ కేజ్రీవాల్‌కు కండిషన్లతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఆ క్రమంలో జూన్ 2వ తేదీన మళ్లీ లొంగిపోవాలని కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే తనకు అనారోగ్య సమస్యలు ఉన్నాయని.. దీంతో తనకు మరో వారం రోజుల బెయిల్ పొడిగించాలంటూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జస్టిస్ జేకే మహేశ్వరి, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన వెకేషన్ బెంచ్ పై విధంగా స్పందించింది.

# కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

## -వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



తరంగాలు-వనపర్తి
వనపర్తి జిల్లాలో జూన్ 9న నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు పరీక్ష కేంద్రం విషయంలో లేదా మరేదైనా సందేహాలు నివృతి కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.
హెల్ప్ లైన్ నెంబర్ 08545-233525 సేవలు పరీక్ష ముందు రోజు జూన్ 8న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తిరిగి జూన్ 9న ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. అభ్యర్థులకు పరీక్ష కేంద్రం వివరాలు లేదా మరేదైనా సందేహాలు నివృతి కోసం అభ్యర్థులు హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చనీ తెలిపారు.

## ఘనంగా వీర సావర్కర్ జయంతి వేడుకలు



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం మంగళవారం రోజు బిజెపి పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో వీర సవర్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య మాట్లాడుతూ స్వాతంత్ర వీర దామోదర సావర్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి. అభినవ్ భారత్ సొసైటీ స్థాపకుడు ఫ్రీ ఇండియా సొసైటీ స్థాపకుడు, విప్లవ రాజకీయాలకు ఆధ్యుడు హిందూ మహాసభ స్థాపకుడు, భారత ప్రథమ స్వాతంత్ర్యోద్యమ చరిత్ర రచయిత, రాష్ట్రీ స్వయంసేవక్ సంఘ స్థాపనకు ప్రేరకుడు, హిందుత్వ భావజాలానికి ఆధ్యుడు, అఖండ భారత్ స్ఫూర్తి ప్రదాత, హిందీని జాతీయ భాషగా ప్రతిపాదకుడు, వేద సంస్కృతి ప్రచారకుడు, అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ ఏనుగు జితేందర్ రెడ్డి జక్క మోహన్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు గుదే మధుసూదన్ ప్రధాన కార్యదర్శిలు చేకూరి మల్లేశం రాధారపు మల్లేశం నాయకులు ముత్తినేని తిరుమలేష్ జినుకల దశరథ మామిడాల యాకేష్ బత్తిని సతీష్ నల్లపోగుల వెంకన్న నరుకుడు బిందెల శీను తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మండల టిడిపి అధ్యక్షుడు



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజు స్వర్గీయ నందమూరి తారకరామారావు 101వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొబ్బల పద్మారెడ్డి.ఈ సందర్భంగా పద్మారెడ్డి మాట్లాడుతూ మరో వందేళ్లు అయినా మసకబారని తేజం నందమూరి తారక రామారావు.తరాలు మారుతున్నా మనుషుల మెదళ్లు కులం క్యాన్సర్‌తో నిండిపోతున్నా తెలుగు జాతికి ఆయన తెచ్చిన గుర్తింపును మాత్రం ఎవరూ చిన్న బుచ్చే ప్రయత్నం చేయలేరు. అదే ఆయన గొప్పతనం. కృష్ణా జిల్లాలోని ఓ పల్లెటూరు నుంచి రైతుబిడ్డగా పయనం సాగించి.. సినీ, రాజకీయ రంగాల్లో .. చెరగని సంతకంగా మారిన యుగపురుషుడు ఎన్టీఆర్. సినిమాల్లో తన ముద్ర ఎంత బలంగా వేశారో రాజకీయాల్లోనూ అలాగే మేరునగధీరుడిగా ఎదిగారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారంలోకి వచ్చాక బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి, అప్పటివరకూ రాజ్యాధికారానికి దూరంగా వున్న కులాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అంటూ తెలుగు రాజకీయ రంగంలో తనదైన ముద్రవేసిన ప్రజానేత. ముఖ్యమంత్రిగా స్త్రీలకు ఆస్తి హక్కును కల్పించారు. ఆంధ్రుల ఆత్మ గౌరవం పేరిట చేసిన నినాదం ఢిల్లీ గుండెల్లో ప్రకంపనలు సృష్టించింది. తెలుగువారి ఆత్మగౌరవ జెండాగా ఢిల్లీవీధుల్లో సంచరించారు. తెలుగు భాషకి, జాతికి ప్రత్యేక గుర్తింపును సంపాదించి పెట్టిన వ్యక్తి ఎన్టీఆర్. గ్రామీణ జీవనంలో తిష్టవేసిన కరణం, మునసబు వంటి ఫ్యూడల్ వ్యవస్థలను రద్దుచేసి బడుగు, బలహీన వర్గాలకు ప్రజాస్వామ్య వ్యవస్థలను దగ్గర చేశారు. అనేకమందికి రాజకీయ అవకాశాలు కల్పించి నేతలుగా తీర్చిదిద్దారు. తెలుగుదేశం పార్టీని కేవలం ఒక రాజకీయ పార్టీగా గాక సాంఘిక విప్లవ సాధనంగా తీర్చిదిద్దారు. ఆద్యంతం పేదల పెన్నిధిగా జీవించారు. కరిగిపోయే కాలంలో చెదరని జ్ఞాపకం ఎన్ టి ఆర్. రాజకీయ వ్యూహాల్లో ఆయన కుల చట్రంలో ఇరుక్కుపోవచ్చు కానీ.. ఆయన ఇచ్చిన గుర్తింపు .. తెలుగువారికి ప్రత్యేకం. ఆయన ప్రభ మరో వందేళ్లయినా మసకబారదు అని ఆయన అన్నారు.


# దళిత బందు 12 లక్షలతో పునరుద్ధరణ చేయాలి

**-హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా జుట్టు యాదగిరి నియామకం**
**-మాలమహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డా"పసుల రాంమూర్తి**



**తరంగాలు/ వరంగల్ జిల్లా ప్రతినిధి:** మాలమహానాడు ఆఫ్ ఇండియా ముఖ్య నాయకుల సమావేశం సికింద్రాబాద్ లోని మారేడు పల్లీ సంఘం కార్యలయం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశం నకు ముఖ్య అతిది గా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి హాజరు అయి ప్రసంగించారు గత ప్రభుత్వం దళిత బంద్ లో అవక తావకలు జరిగినవి అని అన్నారు ఈ ప్రభుత్వం 12 లక్షల తో పునరుద్దరణ చేయా లని కోరారు దళిత బంద్ పేదలకు గత ప్రభుత్వం లాగా కాకుండా దళితుల అందరికి వర్తించాలి అని అన్నారు హైదరాబాద్ నల్లగుంట కు చెందిన సినియర్ నాయకులు జుట్టు యాదగిరి కి జిల్లా ప్రధాన కార్యదర్శి గాఏకగ్రీవంగా నియామకం చేసి నియామక పత్రం జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి జాతీయ ప్రధాన కార్యదర్శి దాసండ్ల ప్రభాకర్ చేతుల మీదుగా అందచేశారు ఈ కార్యక్రమం లో జాతీయ ప్రధాన కార్యదర్శి దాసండ్ల ప్రభాకర్ సేటు,గిరీష్, యాదవ్ సేటు,సుఖదేవ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ పాలు తయారు చేస్తున్న వ్యక్తి అరెస్టు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో కల్తీ పాలు తయారు చేస్తున్నట్లు ఎస్వోటీ పోలీసులు గుర్తించారు ప్రశాంత్ అనే వ్యక్తి కల్తీ పాలను తయారుచేసి విక్రయిస్తున్నట్లుగా గుర్తించి అతని వద్ద నుంచి 60 లీటర్ల పాలను అదేవిధంగా హైడ్రోజన్ పెరాక్సైడ్ 250 మిల్లీ లీటర్లు, దోల్పూర్ స్కిమ్డ్ మిల్క్ పౌడర్ 8 కిలోలు స్వాధీనంచేసుకున్నారు అంతే కాకుండా ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# గుర్తింపు లేనటువంటి ప్రైవేట్ పాఠశాలలపైన చర్యలు తీసుకోవాలి.

**పేద ప్రజలందరూ ప్రైవేట్ స్కూళ్లకు బానిసలు అవుతున్నారు..**



**పినపాక /తరంగాలు .** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గుర్తింపు లేనటువంటి ప్రైవేటు పాఠశాల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ అన్నారు అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కనీసం ఎలాంటి సౌకర్యాలు లేకుండా వారికి ఇష్టం వచ్చినట్లుగా పాఠశాలలు నడుపుతూ ధనార్జనయ ధీయంగా చేసుకొని సొమ్ము చేసుకుంటున్నటువంటి ప్రైవేట్ పాఠశాల పైన ఉన్నత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు అన్నారు అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏ ఒక్క ప్రైవేటు పాఠశాలలకు కనీస సౌకర్యాలు లేవని అన్నారు కనీసం పాఠశాల చుట్టూ అగ్నిమాపక యంత్రం తిరగడానికి స్థలం లేదన్నారు అదేవిధంగా పాఠశాలకు ఆడతలం లేదు జీవో నెంబర్ ఎంఎస్1 ప్రకారం ఏ ఒక్క పాఠశాల నియమ నిబంధనలు పాటించడం లేదని అన్నారు ఇలాంటి పాఠశాల పైన ఉన్నత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని ఇలాంటి పాఠశాలలను అన్నారు అదేవిధంగా పుస్తకాలు మరియు టై బెల్టు అమ్మినట్లయితే అట్టి పాఠశాలల యొక్క గుర్తింపును రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమాలను నియమ నిబంధనలు ఇచ్చిందన్నారు పాటించిన పక్షంలో మా నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అట్టి పాఠశాలల గుర్తింపు రద్దు అయ్యే వరకు కార్యక్రమం చేపడతామని అన్నారు ఇట్టి కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్, జనగం సాంబశివరావు, రాజం రాకేష్, ధర్మయ్య, మరియు జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీజేయు ఆలేరు మండల అధ్యక్షునిగా వెంకటేశ్వర్లు



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :** యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆలేరు మండలం అధ్యక్షులుగా చింతకింది వెంకటేశ్వర్లు మంగళవారం రోజున జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానుర్ బాబా ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం నూతనంగా నియామకమైన మండల కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికైన వారిలో ఉపాధ్యక్షులుగా వంగరి శివ కుమార్ , ప్రధాన కార్యదర్శిగా గంగదారి శ్రవణ్ కుమార్, సహాయ కార్యదర్శిగా శనిగరం శ్రీనివాస్ , కోశాధికారిగా చింతకింది కృష్ణా , కార్యవర్గ సభ్యులుగా నరేష్, అంబికా తదితరులు ఉన్నారు.

# ప్రజల వద్దకే పాలన అందించిన ఘనత ఎన్టీఆర్ ది

**-ఘనంగా నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు**



**తరంగాలు ప్రతినిధి/** జఫర్గడ్ :తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చవనబోయిన సోమనర్సయ్య అధ్వర్యంలో నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సోమనర్సయ్య మాట్లాడుతూ పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి ప్రజల వద్దకే పాలన అందించిన నాయకుడు ఎన్టీ రామారావు అని,నిరుపేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించినటువంటి నాయకుడు అని , తెలుగు జాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహా నాయకుడు ఎన్టీ రామారావు అని అన్నారు. పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లో అధికారం తీసుకొచ్చినటువంటి నాయకులు ఎన్టీ రామారావు అని,ఎన్టీఆర్ జయంతి వేడుకల సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పింన అన్నంతరం పేదలకు పండ్ల పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మొట్టక ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి కలకోట రమేష్, వైస్ ఎంపీపీ కాసార్ల ఏలీయా, టి ఎన్ టి యూ సి మండల అధ్యక్షులు గాడబోయిన బిక్షపతి, సీనియర్ నాయకులు నీలం సారంగం, కాల్వ నర్సింగం, ఎల్లయ్య ,యాకయ్య, బాలయ్య , సమ్మయ్య, కుమార్,

## ఘనంగా సావర్కర్ జయంతి



**తరంగాలు కుత్బుల్లాపూర్** స్వతంత్ర సమరయోధుడు వినాయక్ దామోదర్ సావర్కర్ జయంతి బీజేపీ నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బక్క శంకర్ రెడ్డి సాయి ప్రతాప్, రాజు యాదవ్, పులి రాజు, నరేష్ గౌడ్, నవీన్ సాగర్, కృష్ణ,నరేందర్, భరత్ రాజ్ కుమార్, నవీన్ కుమార్ ,ప్రశాంత్ ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సౌమ్య ఫ్యామిలీని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**తరంగాలు ప్రతినిధి, ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం నుంచి ఉన్నత చదువుల కోసం యూఎస్ఏ వెళ్లి రోడ్డు ప్రమాదంలో చనిపోయిన గుడ్ల సౌమ్య కుటుంబాన్ని యాదగిరిపల్లిలో పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య. అమెరికా నుండి సౌమ్య పార్థివ దేహాన్ని వీలైనంత తొందరగా ఇండియాకు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపిన అయిలయ్య. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న సౌమ్య తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చిన అయిలయ్య.

# కౌంటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**తరంగాలు /మహబూబాబాద్**
జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జూన్ 4 న నిర్వహించ నిన్న కౌంటింగ్ ఏర్పాట్ల పైనమంగళవారం రోజున జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో నిర్వహించనున్న కౌంటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డేవిడ్, ఏడి గ్రౌండ్ వాటర్ సురేష్, సిపిఓ సుబ్బారావు, డిహెచ్ఎస్ఓ మరియన్న ఏవో వెంకటరమణ తాసిల్దార్ భగవాన్ రెడ్డి, ఎలక్షన్ సూపర్డెంట్ పవన్ కలెక్టరేట్ సూపర్డెంట్ భద్రకాళి, రమణి, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శ



**తరంగాలు ప్రతినిధి /జఫ్ఫర్గఢ్**
మండల కేంద్రంలోని ఉప్పుగల్లు గ్రామానికి చెందిన సీనియర్ మహిళా నాయకురాలు బైరి రమ భర్త బైరి యాదగిరి అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి యాదగిరి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అదే గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న బైరి చంద్రమౌళి,బైరి ఎల్లయ్య,గంగాదరి కోమల ను పరామర్శించి వారికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభంకి కృతజ్ఞతలు తెలిపిన రైతులు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని భీమ లింగం కత్వ గేట్లు చెడిపోవడంతో వాటి స్థానంలో మూడు నూతన గేట్లను ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ యొక్క గేట్లను ఏర్పాటు పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆకలి-రహిత ప్రపంచం సాధన దిశగా మలబార్ గ్రూప్

**తరంగాలు /వరంగల్ జిల్లా ప్రతినిధి**
ఆకలి-రహిత ప్రపంచం సాధన దిశగా మలబార్ గ్రూప్ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు 51,000 పోషకాహార ప్యాకెట్లను పంపిణీ చేయడానికి మలబార్ గ్రూప్ ప్రారంభించి, కొనసాగిస్తున్న సామాజిక సేవా కార్యక్రమం 'ఆకలి-రహిత ప్రపంచం'.ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ నిరుపేదలకు పుష్టికరమైన భోజనాన్ని అందిస్తున్నారు,ఇకపై ఈ కార్యక్రమం మరింత మంది ప్రజలకు,నగరాలకు విస్తరించబడుతుంది. ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్ మెంట్ గోల్-2 జీరో హంగర్ ప్రోగ్రాంకు మద్దతుగా ప్రారంభించబడిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం కింద ప్రస్తుతం 31,000 ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయబడుతున్నాయి. ఇకపై ఈ సంఖ్యను పెంచుతూ 51,000 పుష్టికరమైన ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయబడతాయని,మలబార్ గోల్డ్ డైమండ్స్ స్టోర్ లో, మే 28వ తేదీన జరిగిన 'వరల్డ్ హంగర్ డే' కార్యక్రమంలో ఈ విస్తరణ ప్రణాళికను అధికారికంగా ఏసిపి సత్యనారాయణ, సి ఐ నాగబాబు ప్రారంభించారు. స్టోర్ హెడ్ వంశీ, ఈ కార్యక్రమానికి అతిథులకు స్వాగతం పలికి, కృతజ్ఞతలు తెలియజేసారు.ప్రస్తుతం ఈ కార్యక్రమం గల్ఫ్ దేశాల్లోని కొన్ని కేంద్రాలతో పాటు, కేంద్ర పాలిత ప్రాంతాలతో సహా 16 రాష్ట్రాలలో విస్తరించి ఉన్న 37 నగరాల్లో అమలు చేయబడుతోంది. ప్రస్తుత విస్తరణలో భాగంగా, ఈ కార్యక్రమం ఇప్పుడు 16 రాష్ట్రాల్లోని 70 నగరాల్లో చేపట్టబడుతుంది. అంతే కాకుండా, ప్రపంచంలోనే అతిపెద్ద స్థాయి బంగారు గనులకు ప్రసిద్ధి చెందిన ఆఫ్రికన్ దేశం జాంబియాలోని పాఠశాల విద్యార్థులకు సైతం ఈ కార్యక్రమం ద్వారా




సేవలు అందించాలని మలబార్ గ్రూప్ యోచిస్తోంది.ఈ సందర్భంగా ఎంపి అహ్మద్ మాట్లాడుతూ" మన చుట్టూ చాలా మంది వ్యక్తులు ఆకలితో అలమటిస్తున్నారు, వారు రోజుకు కనీసం కడుపునిండా ఒకసారి భోజనం చేయడానికి ఎంతో కష్టపడుతున్నారు. మన ప్రపంచం నుండి ఆకలిని తరిమివేయడానికి కృషి చేస్తున్న ప్రభుత్వాలు,ఏజెన్సీలకు మద్దతుగా మేము ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాము" అన్నారు.సాంఘిక సంక్షేమ కార్యక్రమాల్లో అత్యంత గుర్తింపు పొందిన ఎన్.జి.ఓ థనల్ దయా రిహాబిలిటేషన్ ట్రస్ట్' సహాయంతో హంగర్ ఫ్రీ వరల్డ్ ప్రోగ్రామ్' అమలు చేయబడుతుంది. వివిధ ప్రాంతాల్లో, పరిశుభ్రమైన వాతావరణంలో, ఎంతో నైపుణ్యం కలిగిన చెఫ్ ల ద్వారా పౌష్టికాహారాన్ని తయారు చేసేందుకు ఆధునిక వంటశాలలు ఏర్పాటు చేయబడ్డాయి, మలబార్ గ్రూప్ థనల్ వాలంటీర్లు వీధులు పట్టణ శివారు ప్రాంతాలలో నిరుపేదలను గుర్తించి,ఆహార ప్యాకెట్లను వారి ఇంటి వద్దకే తీసుకుని వచ్చి అందిస్తారు.సమాజంలో ఆకలికి సంబంధించి సామాజిక మరియు ఆర్థిక కారణాలను అంచనా వేయడానికి మా ఎన్.జి.ఓ వాలంటీర్లు లబ్ధిదారులను సర్వే చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, మలబార్ గ్రూప్, థనల్ కలిసి, పేద, అనాథ వృద్ధ మహిళలను గుర్తించి, వారికి ఉచిత ఆహారం, వసతి ఇతర ఆరోగ్య సంరక్షణను అందించడానికి ఇప్పటికే 'గ్రాండ్ మా హోమ్' ప్రాజెక్ట్ ను ప్రారంభించింది. అలాంటి రెండు గ్రాండ్ మా హోమ్'ను బెంగళూరు, హైదరాబాద్ లో ఏర్పాటు చేశారు. చెన్నై, కోల్ కతా, ఢిల్లీ, ముంబై, కేరళలోని కొన్ని ఎంపిక చేసిన నగరాల్లో ఇలాంటి హోమ్ 'లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. నిర్లక్ష్యానికి గురైన మరియు అనాథ మహిళలకు గౌరవంగా జీవించడానికి ఈ హోమ్స్ అవకాశం కల్పిస్థాయి. వీధి బాలల ప్రాథమిక విద్య కోసం గ్రూప్ మైక్రో లెర్నింగ్ ప్రోగ్రామ్ ను కూడా ప్రారంభించింది.ఇవి మాత్రమే కాకుండా, మలబార్ గ్రూప్ ఇతర సాంఘిక సంక్షేమం, వైద్య సంరక్షణ, విద్యార్థినులకు విద్య, పేదల ఇళ్ల నిర్మాణానికి పాక్షికంగా మద్దతు అందించడం వంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో సైతం చురుకుగా పాల్గొంటుంది. మలబార్ గోల్డ్ డైమండ్స్ తో సహా, మలబార్ గ్రూపులోని వివిధ వ్యాపార విభాగాల నుండి వచ్చే లాభాలలో ఐదు శాతాన్ని సామాజిక సేవ, సంక్షేమ కార్యకలాపాల కోసం కేటాయిస్తుంది. ఇటువంటి సామాజిక సంక్షేమ కార్యక్రమాల కోసం ఇప్పటికే 246 కోట్ల రూపాయలను మలబార్ గ్రూప్ ఖర్చు చేసింది అని తెలిపారు.

# గుజరాత్ రాష్ట్రంలో జరిగే గో గుండాల మూకదాడులను ఖండించండి

**-కెవిపిఎస్ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద సంపత్**

**తరంగాలు /వరంగల్ జిల్లా ప్రతినిధి**
గుజరాత్ రాష్ట్రంలో గో రక్షక దళాల ముసుగులో సామూహిక దాడులకు,హత్యలకు పాల్పడుతున్న గో గుండాల అరాచకాలను ఖండించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ అన్నారు. మంగళవారం కెవిపిఎస్ హనుమకొండ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా కార్యాలయం రాంనగర్ లో జరిగింది. ఈ సమావేశంలో సంపత్ మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలోని బస్కంద జిల్లాలో ఒక సంత నుండి రెండు గోవులను కొనుగోలు చేసి తన అవసర నిమిత్తం ట్రాలీలో తరలిస్తుండగా, గో రక్షక దళాల ముసుగులో కొందరు ఆకతాయిలు ఆ బండిని వెంబడించి దురదృష్టవశాత్తు ఆ బండి పంచరవడం



వలన ఆగిపోవడంతో ఇదే అదనుగా భావించి సామూహికంగా మూకుమ్మడిగా దాడి చేస్తుండగా అందులోని డ్రైవర్ పరార్ కాగా, దొరికిన పని చేసుకునే కార్మికుడు మిశ్రి ఖాన్ పై ముకుమ్మడిగా సామూహికంగా దాడి చేయడం వలన, విపరీతంగా కొట్టడం వలన అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.అందురాలైన అతని భార్య, అతనిపై ఆధారపడి నివసించే అతని నలుగురు పిల్లలు అనాథలుగా మారి,అడుక్క తినే స్థితికి చేరుకున్నారని,వారిని ప్రభుత్వం ఆదుకోవాలని, పోలీసులు కూడా నామమాత్రపు కేసు నమోదు చేసి సామూహిక మూగదాడిగా కేసు నమోదు చేయడానికి నిరాకరిస్తున్నారని వెంటనే పోలీసులపై కూడా చర్యలు తీసుకోవాలని వారి కుటుంబానికి న్యాయం చేయాలని లేనిచో అన్ని దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, ముడుసు నారాయణ, జిల్లా మాజీ అధ్యక్షులు జన్ను సాంబయ్య పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై ఉక్కుపాదం





**-నాటు సారా అమ్మిన కొన్న కేసులు తప్పవు**
**-నాటు సారా స్థావరాలపై దాడులు**
**-ఏడు వందల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసిన అధికారులు**

**తరంగాలు– పినపాక**
పినపాక మండలం దుగినేపల్లి గ్రామ పరిధిలో ప్రోహిబిషన్ ఎక్సైజ్ మణుగూరు , ఏడుల్ల బయ్యారం పోలీస్ శాఖ వారితో కలిసి నాటు సారా తయారుచేస్తున్న ప్రదేశాలు గుర్తించి దాడులు నిర్వహించారు. ఆ దాడులలో 700 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, నాటు సారా కాస్తున్న మలోత్ బుజ్జి అనే మహిళను అదుపులోకి తీసుకొన్నారు. ఆమె వద్ద నుండి 5 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకున్నారు. సదరు మహిళను విచారించగా తను పోలిశెట్టి నాగమణి అనే మహిళ నుండి నాటు సారా తయారీకి అవసరమయిన బెల్లం, పటికను కొనుగోలు చేశానని తెలిపగా బెల్లం పటిక అమ్ముతున్న సదరు మహిళపై కూడా కేసు నమోదు చేశారు. అనంతరం గ్రామంలో నాటు సారా వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. నాటు సారా తయారు చేసిన, అమ్మకం జరిపిన లేదా నాటు సారా తయారీకి అవసరమైన బెల్లం , పటిక విక్రయించిన వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని, బైండోవర్ కేసులను ఉల్లంఘించిన వారిపై లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై కిషోర్ బాబు, ఈ. బయ్యారం ఎస్సై వెంకటప్పయ్య , సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్రమణ చెరలో చెరువు శిఖం భూములు

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణానికి యాదిరిపల్లి గ్రామానికి మధ్యలో ఉన్న సంధిల్లపల్లి చెరువులో నిన్న రాత్రి దొంగలు పడ్డారు చాపల దొంగలు కాదండి చెరువు స్థల కబ్జా దొంగలు అర్ధరాత్రి పెద్ద పెద్ద టిప్పర్ వాహనాలతో మట్టిని తెచ్చి వారు కబ్జా చేసిన స్థలంలో



మట్టిని నింపుతున్న క కబ్జా కారులు అధికార పార్టీ నాయకుల ప్రతిపక్ష పార్టీ నాయకుల రాజకీయ దొరల రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఎవరికి వీరు అర్ధరాత్రి చెరువు కబ్జా కార్యక్రమ పనులు చేస్తే అడిగే వారు లేరనా అధికారులకు అంతా తెలుసా అందుకనేనా ఎన్ని పత్రికలలో వార్తలు వచ్చిన ఎన్నో ప్రజా సంఘాలు చెరువు స్థలం కబ్జా అని మొత్తుకుంటున్న కబ్జా కారులపై చట్టపరమైన చర్యలకు వెనకడుగు వెయ్యటానికి గల కారణం ఏమిటి...?

తరంగాలు Tharangalu Daily News Paper

# భువనగిరి ఎంపీగా బూర గెలుపు ఖాయం

### -బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రామచంద్రు యాదవ్.



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ మండల నాయకులు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొత్త రామచంద్రు యాదవ్ ఒక ప్రకటనలో భువనగిరి గడ్డమీద బీజేపీ జెండా ఎగరవేయడం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు.ప్రజలు మార్పుకోరుకుంటున్నారని కేంద్రంలోనూ నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్నారని దేశ ప్రజలందరూ మోడీయే ప్రధాని కావాలని ఆకాంక్షిస్తున్నారని వారన్నారు.రాబోయే రోజుల్లో దేశం మరింత పురోగతి సాధించబోతుందని, బడుగు బలహీన వర్గాల వారు మధ్యతరగతి కుటుంబాల వారికి లాభం చేకూర బోతుందని,మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని ప్రజలకు చేరువయ్యా అని అందరికీ సమ న్యాయంజరుగుతుందని,మోడీ ప్రభుత్వ హయాంలో ప్రపంచ దేశాల్లో భారత దేశ చరిత్ర చాటి చెప్పబడుతుందని వారుకొనియాడారు.ఏది ఏమైనాప్పటికీని భువనగిరి గడ్డమీద బిజెపి జెండా ఎగరబోతుందని కేంద్రంలోనూ బిజెపి ప్రభుత్వం ఏర్పడబోతుందని వారు అన్నారు.

# చోరీలకు పాల్పడతున్న దొంగ అరెస్టు

**తరంగాలు ప్రతినిధి/వరంగల్**




సొంత ఇంటి నిర్మాణంతో పాటు దుబాయ్‌కు వెళ్ళేందుకు చోరీలకు పాల్పడతున్న అంతర్ జిల్లా దొంగను సిసిఎస్, మట్వాడ పోలీసులు సంయుక్తంగా కల్సి అరెస్టు చేసారు. అరెస్టు చేసిన నిందితుడి నుండి సుమారు 22లక్షల రూపాయల విలువల్కైన 270 గ్రాముల బంగారు అభరణాలతో పాటు, రెండు ద్విచక్రవాహనాలు, 50వేల రూపాయల నగదు, ఒక మోబ్కెల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ అరెస్టుకు సంబందించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ వివరాలను వెల్లడిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మండలం, సంకేపల్లి గ్రామం, ప్రస్తుతం సిద్ధిపేట జిల్లా చేర్యాలలో నివాసం వుంటున్న జింక నాగరాజు ద్విచక్ర వాహన మెకానిక్‌గా పనిచేస్తూనే ద్విచక్ర వాహనాల క్రమవిక్రయాలతో వచ్చే అదాయం తన జల్సాలకు సరిపోకపోవడంతో పాటు మరింత పెద్ద మొత్తంలో డబ్బును సులభంగా సంపాదించాలనే ఆలోచనతో ద్విచక్రవాహనాలు చోరీ చేసి వాటిని అమ్మి డబ్బును జమ చేయలనుకున్నాడు. ఈ ఇదే ఆలోచనతో నిందితుడు 2011 నుండికరీంనగర్,జమ్మికుంట,కామారెడ్డి,సిద్ధిపేట,వేములవాడతో మరికొన్ని ప్రాంతాల్లో ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడి పోలీసులకు చిక్కి జ్కెలు పాల్కెనాడు. జ్కెలులో జీవితం అనంతరం కుడా నిందితుడిలో ఎలాంటి మార్పు రాకపోగా, ద్విచక్రవాహనాలు చోరీలకు స్వస్తి పలికి తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీలకు సిద్దపడి నిందితుడు 2016 సంవత్సరం నుండి 2022 వరకు నిందితుడు వరంగల్, జనగాం సిద్దిపేట, భూపాల్‌పల్లి జిల్లాల్లో మొత్తం 38కి పైగా తాళం వేసివున్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడటంతో సంబందిత పోలీస్ స్టేషన్ పోలీసులు నిందితుడుని పలుమార్లు అరెస్టు చేసిన జ్కెలుకు తరలించారు. గత సంవత్సరం మార్చ్ మాసంలో జ్కెలు నుండి విడుదల్కెన నిందితుడు తాను సొంత ఇంటి నిర్మాణంతో పాటు, దుబాయికి వెళ్ళేందుకు అవసరమయిన డబ్బును సంపాదించాలనే లక్ష్యంగా నిందితుడు మరో మారు చోరీలకు తెగపడ్డాడు.ఇందులో భాగంగా నిందితుడు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధితో పాటు జగిత్యాల, యాదాద్రి జిల్లాలో మొత్తం 20 చోరీలకు పాల్పడ్డాడు. ఇందులో మట్టెవాడ, మీల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు చొప్పున అలాగే ఇంతేజార్‌గంజ్, కెయూసి,హనుమకొండ, ఐనవోలు,నల్లబెల్లి,జనగాం,బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చొప్పున తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీలకు పాల్డడగా, మట్వాడా, సుబేదారి పోలీస్ స్టేషన్లపరిధిలో రెండు ద్విచక్రవాహనాలు చోరీ చేయగా, జగిత్యాల నాలుగు చోరీలు, యాదాద్రి ఒక చోరీకి నిందితుడు పాల్పడ్డాడు. ఈ చోరీలపై అప్రమత్తమైన పోలీసులు వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్ అధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చోరీలు జరిగిన ప్రదేశాల్లో పోలీసులకు లభించిన అధారాలతో పాటు ప్రస్తుతం పోలీసుల వద్ద వున్న టెక్నాలజీని వినియోగించి నిందితుడుని గుర్తించిన పోలీసులు నిఘా ఏర్పాటు చేసారు. ఇందులో భాగంగా మంగళవారం నిందితుడు చోరీ చేసిన బంగారు అభరణాలను అమ్మేందుకు ద్విచక్రవాహనంపై వస్తున్నట్లుగా పోలీసులకు పక్కా సమాచారం రావడంతో నిందితుడి పట్టుకోనేందుకు మట్వాడా, సిసిఎస్‌పోలీసులు సంయుక్తంగా ఆర్.ఎన్.టి రోడ్డు వాహన తనీఖీలు నిర్వహిస్తుండగా ద్విచక్రవాహనంపై వస్తున్న నిందితుడుని పోలీసులు అనుమానంతో తనీఖీ చేయగా నిందితుడు వద్ద బంగారు అభరణాలు, పెద్ద మొత్తం నగదు లభించడంతో నిందితుడు అదుపులోకి తీసుకోని విచారించగా నిందితుడు తాను చోరీలను పోలీసుల ఎదుట అంగీకరించాడు నిందితుడుని పట్టుకోవడంలో ప్రతిభ కనభరిచిన ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్‌తో పాటు సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్‌బారీ, అదనపు డిసిపి రవి, వరంగల్ ఎసిపి నందిరాంనాయక్, సిసిఎస్,మట్వాడా ఇన్స్‌స్పెక్టర్లు అబ్బయ్య, గోపి, అసిస్టెంట్ అనాటికల్ అఫీసర్ సల్మాన్‌పాషా, సిసిఎస్ ఏఎస్ఐ శివకుమార్, హెడ్‌కానిస్టేబుళ్లు నజీం, ఆహ్మద్, జంపయ్య, కానిస్టేబుళ్ళు మధుకర్, రాములు, వెంకన్న,కిరణ్‌కుమార్, నజీరుద్దీన్, శ్రీకాంత్‌తో పాటు మట్వాడా ఎస్.ఐ కుమార్ కానిస్టేబుళ్ళు అలీ, హరికుమార్ రాజేందర్,ఐటీకోర్ టీం కానిస్టేబుళ్ళు నగేష్,ప్రవీణ్‌లను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

# రిజిస్ట్రేషన్లకు వచ్చే వారికి సకల సౌకర్యాలు కల్పించాలి సీఎం రేవంత్ రెడ్డి

### అంతర్గత సమావేశంలో అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

**తరంగాలు /హైదరాబాద్**

రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ హంగులతో అధునాతనంగా నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో సంబంధిత అధికారులతో అంతర్గత సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ శాఖ పని తీరు, మౌలిక వస తులు, ఉద్యోగ ఖాళీలు తదితర అంశాలను ఈ సందర్భంగా సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర ఖజానాకు పెద్ద మొత్తంలో ఆదాయాన్ని అందిస్తున్న ఆ శాఖను మరింత పటిష్ట పరచాలని ఈ సందర్భంగా సీఎం అధికారులకు సూచించారు. రిజిస్ట్రేషన్లకు వచ్చేవారికి



కూర్చోడానికి కనీసం కుర్చీ లు కూడా లేకపోవడంతో చెట్ల కింద, నీడ దొరికిన చోట నిరీక్షిస్తున్నారనీ, ఇకపై ఆ పరిస్థితి ఉండకూడదని అన్నారు.అన్ని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు లను మోడల్ రిజిస్ట్రేషన్ ఆఫీసులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. "రాష్ట్రంలో మొత్తం 144 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులున్నాయి. ఆదాయం వచ్చే ఆఫీసుల వీటిలో 38 ఆఫీసులు మాత్రమే సొంత భవనాల్లో ఉన్నాయి. ఆదిలాబాద్‌లో బోథ్, మేడ్చల్ జిల్లా షామీర్ పేటలో కొత్తగా నిర్మించిన కార్యాలయాలు ఎన్నికల కోడ్ తర్వాత ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి.మిగతా 104 ఆఫీసులు అద్దె భవనాల్లోనే కొనసాగు తున్నాయి. 52 చోట్ల ఆఫీ సులకు అవసరమయ్యే భవనాల నిర్మాణానికి ప్రభుత్వ భూమి కేటా యించింది" అని సీఎంకు అధికారులు వివరించారు.భూములు సిద్ధంగా ఉన్న చోట వీలైనంత త్వరగా మోడల్ రిజిస్ట్రేషన్ ఆఫీసులను నిర్మించాలనీ, మిగతా 52 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సరిపడే స్థలాలను అన్వేషించాలని ఈ సందర్భంగా అధికారు లను ఆదేశించారు.పబ్లిక్ యుటిలిటీ కింద సేకరించిన స్థలాలు అందుబాటులో ఉంటే అక్కడే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

# కుంజా రాజాశేఖర్ భౌతిక దేహానికి నివాళర్పించిన మాజి ఎమ్మెల్యే రేగా కాంతారావు



**పినపాక /తరంగాలు**



అశ్వాపురం మండలం పాములపల్లి గ్రామానికి చెందిన కుంజా రాజశేఖర్,(28) సం" సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా,వారి స్వగృహంకి వెళ్లి వారి భౌతికదేహానికి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచిన బి ఆర్ ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు , పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు

# శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలు

### -శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో.

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో శ్రీహనుమాను జయంతి సందర్భంగా తేది:01.06.2024 శనివారంఉ.8.30ని.లకు శ్రీఆంజనేయ స్వామి వారికి 108 కలశాలతో



అభిషేకం,ఉ.10.30 ని.లకు నాగవల్లి దళార్చన (ఆకుపూజ), అష్టోత్తరం, సింధూరార్చన. ఉ.11.30 ని.లకు పల్లకీ సేవ మ.12.00గం.లకు మహా నివేదన,మంగళ హారతి తదుపరి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించబడునని, ఇట్టి కార్యక్రమాలలో భక్తులు పాల్గొని శ్రీస్వామివారి కృపకు పాత్రులు కాగలరని దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్.మోహన్ బాబు తెలిపారు.

# సోమనర్సయ్య గుప్తా దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి శ్రేణులు



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**

యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి పార్టీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య గుప్తా దంపతులకు పెళ్లిరోజు సందర్భంగా బీజేపీ జిల్లా మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. తెలిపినవారిలో రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీదర్ రెడ్డి,బొట్టు అబ్బయ్య,జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి,బొట్టు కృష్ణ,మన్నేం మల్లారెడ్డి, లెంకలపల్లి శ్రీనివాస్ గుప్తా, ఆత్మకూరు(ఎం), మోత్కూర్ మండలాల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, గౌరు శ్రీనివాస్ గుప్తా, మండల బిజెపి ఉపాధ్యక్షుడు గూదే మధుసూదన్ యాదవ్, నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాజకీయాలకు సరికొత్త నిర్వచనం ఎన్టీఆర్

### -మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**తరంగాలు -వనపర్తి**

రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన నేత దివంగత ఎన్టీఆర్ అని, ఎన్టీఆర్ తోనే తెలుగు సత్తా ప్రపంచానికి తెలిసిందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు.విశ్వవిఖ్యాత నందమూరి తారక రామారావు 101జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలోని నిరంజన్ రెడ్డి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మాట్లాడుతూ రాజకీయ చరిత్రలో సంక్షేమ పథకాలకు నాంధిపలికన నాయకుడు ఎన్టీఆర్ అని వారికి దీటుగా సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేసిన



నాయకుడు కెసిఆర్ అని అన్నారు.పేదప్రజలకు ఆసరా పింఛన్లు, 2 రూపాయలకు కిలో బియ్యం,రైతులకు సబ్సిడీ కరెంటు,పేదలకు పక్కా గృహాలు,జనతవస్త్రాలు, మహిళలకు సమాన ఆస్తిహక్కు కలిపించిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.వారి మార్గదర్శనం లో కెసిఆర్ రైతు బంధు, రైతు భీమా, రైతు ఋణ మాఫీ, మహిళలకు కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్టు యువతకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత కెసిఆర్ ది అని అన్నారు. ఎన్టీఆర్ పథకాలను అన్ని రాజకీయ పార్టీలు ఆచరిస్తున్నాయని,ప్రపంచం కొనియాడదగిన మహానాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు.

# అమెరికా ఫార్మ్ సందర్శించిన ప్రశాంత్ రెడ్డి

**తరంగాలు-కమ్మర్ పల్లి**

అమెరికా పర్యటనలో భాగంగా కాలిఫోర్నియా రాష్ట్రం ఫ్రెస్నో స్టేట్ యూనివర్శిటీ ఫార్మ్ ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మంగళవారం సందర్శించారు. పంటల ఆధునిక సాగు తీరును ఆయన పరిశీలించారు.ఈ ఫార్మ్ లో స్వీట్ కార్న్ (తెల్ల మొక్కజొన్న) ఎల్లో కార్న్ (పసుపు మొక్క జొన్న) ఆల్మాండ్ (బాదం), పార్స్లీ మోన్ పండ్ల తోటల ఆధునిక సాగు తీరును ఆ ఫార్మ్ డీన్ అయిన విన్స్ రోస్ ను ప్రశాంత్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానికురాలు క్యాండీస్, నిరజా రెడ్డి, నరేష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# మల్లన్నకు ఓటు వేసిన ప్రతి పట్టా బద్రునికి ధన్యవాదాలులి

**-డబ్బులను పట్టించుకోని పట్ట భద్రులు**
**-జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లింగా రెడ్డి**



తరంగాలు /నర్సింహులపేట

నర్సింహులపేట మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో పట్టా బద్రులు వచ్చి ఓటును వినియోగించు కొని తీన్మార్ మల్లన్నకు ఓటు వేసిన ప్రతి ఓటర్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్రి లింగారెడ్డి అన్నారు. వారు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ పార్టీ పైన నమ్మకంతోని పట్టభద్రుడు ఓటు హక్కును వినియోగించుకున్నారని కచ్చితంగా తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓట్లతో అత్యధిక మెజార్టీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి కచ్చితంగా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ అని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడే పార్టీ అని వారు పేర్కొన్నారు. బిఆర్ఎస్, బీజేపీ ఎన్ని ఎత్తు గడలు వేసి ఓటర్లను ప్రలోభ పెట్టిన ఓటర్లు వారి వైపు ముగ్గు చూపలేదని వారన్నారు. తీన్మార్ మల్లన్న మంచి సేవకుడని నిరుద్యోగుల సమస్యల పైన ప్రశ్నించే గొంతుకని గతంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎండగట్టిన ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్న అని వారు కొనియాడారు. బ్లాక్ మెయిల్ అని దుష్ప్రచారం చేసిన వారికి సరైన బుద్ధి మల్లన్న విజయంతో చెబుతామని వారు తెలిపారు. రాష్ట్రంలో అధికారం కోల్పోయిన దగ్గర నుండి కేటీఆర్ కు మతిస్థిమితం లేకుండా మతిభ్రమించి కాంగ్రెస్ పార్టీని తిడుతున్నారని వారన్నారు. ఎన్నికల కోడ్ వెంటనే గ్రామాల్లో ఇందిరమ్మ స్వరాజ్యం ఇందిరమ్మ ఇల్లు ప్రవేశపెడతామని వారు హామీ ఇచ్చారు. మానుకోట జిల్లా ను ఆదర్శవంతమైన పరిపాలన ఏ ప్రభుత్వంలో అందిస్తామని వారి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్నిక కోసం మొదటి నుండి యూత్ కాంగ్రెస్ నేతలు నరసింహుల పేట మండలంలో కష్టపడి కృషి చేశారని అందరికీ పార్టీలో అవకాశాలు ఉంటాయని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మరిపెడ అధ్యక్షులు దాస రోజు రాజశేఖర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిర్ర సతీష్ గౌడ్ మండల కాంగ్రెస్ నాయకులు బాణాల ప్రవీణ్ ఎస్సీ సెల్ నాయకులు రాజూ వీరన్న యూత్ కాంగ్రెస్ కొమ్ముల వాంఛ అధ్యక్షులు ఉపేందర్ గౌడ్ సురేష్ నాయక్ సతీష్ మహేష్ సుమన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ టీ ఓ ఆఫీసులపై ఏసీబీ దాడులు




తరంగాలు ప్రతినిధి: హైదారాబాద్:

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆర్డిఓ కార్యాలయాల్లో బోర్డర్ చెక్ పోస్టులో ఏ.సీ.బీ అధికారులు ఏకకాలంలో దాడులు చేశారు. నల్గొండ కరీంనగర్,మహబూబాబాద్, సిద్దిపేట,హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాలలోని రోడ్డు రవాణా శాఖ కార్యాలయం పై ముకుమ్మడిగా అవినీతి నిరోధక శాఖ అధికారులు రైడ్స్ చేశారు.ఆర్డిఓ ఏజెంట్లను,ఆఫీసర్లను విచారిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వరావుపేట బోర్డర్ చెక్ పోస్ట్ అదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండలం బోరోజ్ చెక్ పోస్ట్ ల దగ్గర ఏసీబీ అధికారులు అకస్మిక తనిఖీలు కొనసాగుతుంది. మహబూబాబాద్ లోని రవాణా శాఖ కార్యాలయంలో పది మంది ఏజెంట్లను ఏ.సీ.బీ అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఆర్డిఓ ఆఫీసులో పత్రాలను డీటెల్ గా పరిశీలిస్తున్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల మౌళిక వసతులను పరిశీలించిన నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు





తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం మంగళవారం గుండాల మండలంలోని సుద్దాల గ్రామంలో మన ఊరు మనబడి పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ మొదటి వారంలోపు పనులన్నీ పూర్తి కావాలని ముఖ్యంగా మౌలిక సదుపాయాలలో భాగంగా మరుగుదొడ్లు త్రాగునీరు విద్యుత్ సదుపాయాలు మరియు ముఖ్యమైన వసతులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గవ్వల మల్లేశం మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు గవ్వల అమరేందర్ పాండు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభాయాత్రను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో హనుమాన్ శోభాయాత్రలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.హనుమాన్ ఆలయంలో ముందుగా పూజలు నిర్వహించిన అనంతరం కొబ్బరి కాయ కొట్టి ట్రాక్టర్ నడుపుతూ హనుమాన్ శోభాయాత్రను ప్రారంభించారు.జైశ్రీరాం అంటూ శోభాయాత్ర కొనసాగగా ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన భక్తి భావంతో కొనసాగాలని బీర్ల ఐలయ్య తెలిపారు.

# చెరువులో మునిగి బర్ల కాపరి మృతి



తరంగాలు - మాక్లూర్

మండలంలోని రామచంద్ర పల్లి గ్రామంలోని చెరువులో బర్లా కాపరి మృతి చెందిన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని బార్ల కాపరి జ్వాల దుర్గయ్య (65) గేదెలను సోమవారం సాయంత్రం తీసుకొని వెళ్ళి చెరువులో గేదెలతో పాటు దిగి ఊపిరి ఆడక మునిగి పోయాడని, మంగళవారం ఉదయం శవం బయటకు తేలినట్లు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి, మృతుని బార్య దుర్గమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# అమృత వర్షణి జ్ఞాపకార్ధం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ...





**-డాక్టర్ అనితా రెడ్డిఆధ్వర్యంలో అందజేసిన దాసరి రాము-మానస దంపతులు..**

తరంగాలు ప్రతినిధి/వరంగల్

అనురాగ్ సొసైటీ,ది.నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ నేషనల్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ అనితా రెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండ కలెక్టరేట్ దగ్గరలోని అనాధ బాలికల బాలసదనం వసతిగృహం విద్యార్థులకు ఉచితంగా లాంగ్ నోట్ బుక్స్, స్టేషనరీ, స్నాక్స్ ,మంగపేట వాస్తవ్యులు దాసరి రాము, మానస దంపతులు వారి కూతురు అమృత వర్షణి జ్ఞాపకార్ధం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ ఉండే పిల్లలు అంతా పేద, అనాధ పిల్లలు అని అన్నారు, పిల్లలకు వేసవి సెలవులు ముగిసి పాఠశాల లు ప్రారంభానికి ముందే నోట్ బుక్స్, స్టేషనరీ అవసరం ఉండడంతో వారికి సహరించడానికి అందించా మని అలాగే బాలసదనం పిల్లలకు, శిశుగృహ పిల్లలకు పండ్లు, బిస్కెట్లు, కేక్స్ పంపిణీ చేయడం జరిగింది పిల్లలు బాగా చదువు కోవాలని అన్నారు, మరో అతిథి రిటైర్డ్ సి. డి పి. ఓ విజయలక్ష్మి మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణ తో మంచి నడవడికతతో ఒక లక్ష్యము పెట్టు కొని చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదువు కోవాలని అన్నారు అప్పుడే మంచి ఉద్యోగాలు వస్తాయని ,ఉన్నత స్థానాలు చేరుతారని,అన్నారు అందివచ్చిన అవకాశాలు వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ అనితా రెడ్డి, రిటైర్డ్ సి. డి. పి. ఓ.విజయలక్ష్మీ, దాసరి రాము, మానస, చరణ్ కుమార్ , గోకారపు మౌనిక, బాలదనం నిర్వహణ సిబ్బంది రాజేశ్వరి విద్యార్దులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బేల లక్ష్మి జ్ఞాపకార్థంగా వృద్ధులకు అన్నదానం

**-యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యం లో 310వ రోజు అన్నదాన**




తరంగాలు ప్రతినిధి/వరంగల్

బేల లక్ష్మి జ్ఞాపకార్థంగా అనాధ వృద్ధులకు అన్నదానం నిర్వహించి వారి కుటుంబ సభ్యులు మానవత్వం చాటుకున్నారు. యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా, , గీసుకొండ మండలం ,మొగిలిచర్ల గ్రామానికి చెందిన బేల రాజేష్ , పూర్ణచందర్,మనోహర్ ల తల్లి బేల లక్ష్మి 19వ సంవత్సరికం సందర్భంగా భర్త బేల దుర్గయ్య , కుమారుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 310వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో భర్త బేల దుర్గయ్య , కుమారులు బేల రాజేష్ , బేల పూర్ణచందర్ , బేల మనోహర్ , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలు అరెస్ట్





**-వెండి, బంగారం, లాప్టాప్, ద్విచక్ర వాహనం,, స్వాధీన పరుచుకున్న పోలీసులు**

పినపాక / తరంగాలు

మణుగూరు లో చోరికి పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 9 తులాల బంగారం, 10 తులాల వెండి, ఒక ద్విచక్ర వాహనం ల్యాప్ టాప్ స్వాధీనం చేసుకున్నట్లు సి ఐ సతీష్ తెలిపారు. మణుగూరు సిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మంగళవారం ఆయన వివరాలు వెల్లడించారు. దొరిశెట్టి స్వామి నిరంజన్, మోహన్ అనే వ్యక్తులు ముఠాగా ఏర్పడి భద్రాచలం, కొత్తగూడెం, మణుగూరు, భూపాల్ పల్లి, రామగుండం వివిధ ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడినట్లు సిఐ తెలిపారు. వీరిపై మణుగూరు మండల పరదిలో పివీ కాలనీ అలాగే కొత్తగూడెం వన్ టౌన్ పరిధిలో 14 కేసులు ఉన్నట్లు సి ఐ సతీష్ కుమార్ వెల్లడించారు. వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు సీఐ సతీష్ కుమార్ వెల్లడించారు.ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# వేసవి శిక్షణ శిబిరంలో పండ్లు గుడ్లు పంపిణీ

**-పండ్లు గుడ్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి.**



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ వలిగొండ హై స్కూల్ క్రీడా మైదానంలో ప్రభుత్వం చేపట్టిన వేసవి కాల శిక్షణ తరగతులకు ప్రతిరోజు లాగే మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం దాత తుర్కపల్లి ఎంపీటీసీ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి గుడ్లు బిస్కెట్లు విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ వేసవికాల శిక్షణ తరగతులకు ప్రతిరోజు ఉదయం క్రీడా మైదానంలో ఆటలు నేర్పించే ఇన్చార్జులు చెప్పే విధంగా ఉండవలెనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ వాకర్స్ అసోసియేషన్స్ సభ్యులు బచ్చు శ్రీనివాస్,పోలేపాక బిక్షపతి,నాగేల్లి వలి, మైసొల్ల శ్రీకాంత్, ఎడవెల్లి అనిల్, తవుటం రమేష్,పల్లెర్ల నరేష్,దంతూరి వెంకటేష్ వేసవి కాల శిక్షణ తరగతులకు ఇన్చార్జులు ఎక్కలదేవి మల్లేశ్,చండి ప్రసాద్, స్వామి రాజ్,పోలెపాక సాయి కుమార్ వాకర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 5 నాటికి ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలి





**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /
మంగళవారం పాల్వంచ మరియు బూర్గంపాడు మండలంలో గల కుట్టు కేంద్రాలను మరియు అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాల పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తనిఖీ చేశారు. పాల్వంచ మున్సిపాలిటీ నందు ఏకరూప దుస్తుల తయారీ తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ వారికి నిర్దేశించిన ఏకరూప దుస్తులు మరియు ఇప్పటివరకు పూర్తి అయిన ఏకరూప దుస్తులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏకరూప దుస్తు ల తయారీ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. పాల్వంచ మండలం సీతారాంపురం ఆవాస కేంద్రం నందు ఏర్పాటుచేసి ఏకరూప దుస్తుల కేంద్రం ను పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని ఏకరూప దుస్తులు ల పూర్తి అయినవి ఇంకా ఎన్ని కావలసి ఉన్నవి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జూన్ 5 నాటికి తయారీ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. సీతానగరం ప్రజలు తాగునీటి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వీడియో పాల్వంచ మరియు ఏఈ మిషన్ భగీరథ సమస్య గురించి అడిగి తెలుసుకుని సత్వరమే పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు గ్రామపంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. అనంతరం బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులనుకలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యుత్ తీకరణ పనులు ఎందుకు చేపట్టలేదని అధికారులను అడుగగా తమకు అందిన నివేదిక అందు విద్యుదీకరణ పనులు లేనందున చేపట్టలేదని అధికారులు తెలిపారు. అనేకమార్లు టెలికాన్ఫరెన్స్ లు, వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ విద్యుదీకరణ పనులు నివేదిక నందు చేర్చకపోవడం పట్ల ఎంపీడీవో, ఎంఈఓ మండల అసిస్టెంట్ ఇంజనీర్ దీనికి సంబంధించి వివరణ రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న కుట్టు కేంద్రం తనిఖీ చేశారు కేవలం 15 శాతం మాత్రమే కుట్టు పని పూర్తి అయిందని అసహనం వ్యక్తం చేశారు. దుస్తుల తయారీ వేగవంతం చేయాలని దానికి అనుగుణంగా టైలర్ లను పెంచుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి, తాసిల్దారు వివేక్ మరియు ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను విక్రయించి అమాయక రైతులను మోసం చేస్తే సహించేది లేదు

**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**



తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /
జిల్లావ్యవసాయాధికారులు,విత్తన డీలర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో, ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా వ్యవసాయాధికారులు మరియు విత్తన డీలర్లతో ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. జిల్లాలో ప్రస్తుతం నకిలీ విత్తనాల ప్రాబల్యం గురించి వ్యవసాయాధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన మరియు ప్రభుత్వంచే గుర్తించబడిన విత్తనాలను మాత్రమే విక్రయించాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న విత్తన డీలర్లకు సూచించారు. జిల్లాలో ఎవరైనా నకిలీ విత్తనాలను,నాసిరకం పురుగుల మందులను అమ్ముతూ రైతులను మోసం చేసే వారిపై పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. కష్టపడి కడుపు నింపే రైతులను మోసం చేస్తూ దళారులు కొంతమంది నకిలీ విత్తనాలు సరఫరా చేసి రైతులకు నష్టం వాటిల్లేలా చేస్తున్నారని అన్నారు. నకిలీ విత్తనాల సరఫరా,నాసిరకం ఎరువుల కొనుగోలు మరియు విక్రయాలపై ఇకపై మరింత కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ఎస్పీ గారు తెలిపారు. జిల్లాలో పోలీసు,వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తూ పక్కా సమాచారంతో ఎవరైనా నకిలీ విత్తనాల సరఫరా,విక్రయాలు జరిపితే వారిపై దాడులు నిర్వహిస్తామని ఈ సంధర్భంగా హెచ్చరించారు. జిల్లాలో రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలను సరఫరా చేసినా,విక్రయించినా సహించేది లేదని,అట్టి వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అలాగే రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు ధ్రువీకరించిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని,వ్యాపారస్తుల నుంచి తీసుకున్న బిల్లులు కూడా జాగ్రత్తగా ఉంచుకోవాలని రైతులకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. నకిలీ విత్తనాలను అరికట్టడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను నియమించామని వారి ద్వారా మండలాల వారీగా వ్యవసాయ అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహిస్తామని తెలిపారు. నకిలీ విత్తనాలను పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేశామని తెలిపారు. నకిలీ విత్తనాలను,ఎరువులు,నాసిరకం పురుగుల మందులను ముందుగా గుర్తించి,అడ్డుకోవడం,కట్టడి చేయడం, వారు ఎక్కడి నుండి సరఫరా చేస్తున్నారనే సమాచారాన్ని సేకరించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో పోలీసు అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా తక్కువ ధరకు పత్తి విత్తనాలు కానీ ఇంకా ఏమైనా విత్తనాలు కానీ ఇస్తామని మాయమాటలు చెప్పి విక్రయించడానికి వచ్చిన వారి వివరాలను వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. నకిలీ విత్తనాల పట్ల ప్రతి ఒక్క రైతు అప్రమత్తంగా ఉండాలని జిల్లాలో నకిలీ విత్తనాల గురించి ఎటువంటి ముందస్తు సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. కాబట్టి విత్తన మరియు ఫర్టీలైజర్ షాప్ ల యజమానులు రైతులకు నాణ్యమైన విత్తనాలను,ఎరువులను మాత్రమే విక్రయించాలని తెలిపినారు.

# వైభవంగా బరడపోచమ్మ బోనాలు



తరంగాలు-పెద్దకొడప్ గల్
మండల కేంద్రంలో దేవత పోచమ్మకు బోనాలను ఘనంగా నిర్వహించారు మంగళవారం గ్రామాల్లో ప్రతీ ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయల్దేరారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. శివసత్తుల పూనకాలు,యువకుల కేరింతల మధ్య బోనాలుఊరేగింపు నిర్వహించారు. గ్రామస్తులంతా బారడ పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని బోనాల నైవేద్యాన్ని సమర్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు,యువకులు,మహిళలు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన



తరంగాలు /మరిపెడ
అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా మరిపెడ మండలంలోని నిలకుర్తి,రాంపురం, బావోజీ గూడెం,నేతావత్ పర్కజల్ తండా గ్రామాలలో మండల ప్రత్యేక అధికారి జిల్లా వెటర్నరీ డాక్టర్ సుధాకర్,ఎంపీడీవో రేవతి తో కలిసి పర్యటించి స్కూల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు. ప్రభుత్వం ఇప్పటికె 25% నిధులను విడుదల చేసి నందున త్వరి తగతినపనులను పూర్తి చేయాలన్నారు. పనులు పర్యవేక్షించాలని ఆర్ అండ్ బి ఏ ఈ శివకుమార్ ని ఆదేశించారు.

# పాలేరు నియోజకవర్గం లో క్రికెట్ పోటీలు

## ప్రారంబించిన ఎం పి టీ సి ,ఉపేందర్.

**-పాలేరు నియోజకవర్గ స్థాయి మూడు మండలాలు క్రికెట్ పోటీలు.**



తరంగాలు /కూసుమంచి /
కూసుమంచి తిరుమలాయపాలెం నేలకొండపల్లి పరిధిలో కూసుమంచి స్థానిక హై స్కూల్ గ్రౌండ్ నందు క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక కూసుమంచి ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు ప్రారంభించడం జరిగింది. బహుమతులు ప్రథమ బహుమతి 25,116/- ద్వితీయ బహుమతి 20,116/- తృతీయ బహుమతి 10,116/- ఈ టోర్నమెంట్ లో భాగంగా మొదటి మ్యాచ్ సుర్దేపల్లి %జ/ం% కొండాపురం మధ్య జరిగింది. ఈ కార్యక్రమంలో నేస్తం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు చిలకల నాగార్జున, మండల కాంగ్రెస్ నాయకులు భారీ వీరభద్రం,హమీద్,కొండ మహిపాల్,అర్వపల్లి జనార్దన్, మహమ్మద్ షోయబ్ మరియు క్రీడానిర్వాహకులు ముఖిత్, మహేష్,విజయ్,వంశీ,నసీర్, స్థానిక యువకులు,క్రీడాకారులు పాల్గొన్నారు..

# జడ్చర్ల ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గా షేక్ హాజీ

**-మండల అధ్యక్షుడిగా డి శ్రీనివాసులు**



తరంగాలు-జడ్చర్ల
ఈరోజు జడ్చర్ల ఆటో యూనియన్ తరపున జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా షేక్ హజీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా హజి మాట్లాడుతూ
ఆటో యూనియన్ తరపున నన్ను మరోసారి ఎన్నుకున్నందుకు నాకు చాలా ఆనందకరంగా ఉందని తెలిపారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ ఆదిరెడ్డి జక్కా చంద్రమోహన్ బీసీ సంఘం రాష్ట్ర నేత కార్యక్రమంలో పాల్గొన్నారు సూచనల మేరకు ఆటో యూనియన్ కట్టుబడి ఉండాలని పాటించాలని అవగాహన సదస్సు సూచనలు తెలియజేశారు హాజీ నీ సిఐ మరియు బీసీ రాష్ట నేత చంద్రమోహన్ అభినందించారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు వెంకటయ్య రాములు తదితరులు ఆటో యూనియన్ 200 సభ్యులు పాల్గొన్నారు

# స్కూల్ యూనిఫామ్ లను పరిశీలించిన ఎంపీపీ కొప్పు సుకన్య బాషా



తరంగాలు-యాచారం
యాచారం మండల కేంద్రంలోని ఏకారుప దుస్తులను శ్రీ శక్తి బిల్డింగ్ సెంటర్లో మండల అధ్యక్షురాలు కొప్పు సుకన్య బాషా , ఎంపీడీఓ నరేందర్ రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాలల్లో ని విద్యార్థుల కు యూనిఫాములను అందించేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. దుస్తులు పంపిణీ విషయంలో ఎక్కడ నిర్లక్ష్యం వహించవద్దని ఎంపీపీ అన్నారు.

MOVIES TIME

బుధవారం 29, మే, 2024

తరంగాలు
Tharangalu Daily News Paper




# కృతిశెట్టితో కలసి.. మనమే అంటున్న శర్వానంద్

టాలీవుడ్ హీరో శర్వానంద్ నటిస్తోన్న తాజా చిత్రం మనమే. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ÷ూరజీసలిజీ35గా తెరకెక్కుతోంది. కృతిశెట్టి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ నుంచి వెడ్డింగ్ సాంగ్ తప్పా తప్పా అప్‌డేట్ అందించారు మేకర్స్. హీరోహీరోయిన్లపై వచ్చే ఈ సాంగ్‌ను మే 30న లాంఛ్ చేయనున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్ సినిమాపై అంచనాలు పెంచుతోంది. నిరీక్షణ దాదాపు ముగిసింది. ఈ సీజన్ బి÷-గగెస్ట్ ఎంటర్‌టైనర్ మనమే జూన్ 7న విడుదల కానుందని ఇప్పటికే తెలియజేశారు మేకర్స్. మేకర్స్ లాంఛ్ చేసిన చినీసటె క్షొ ఓజీనిజీప౹÷ూ వీడియో సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేసింది. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి ఏడిద రాజా అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. మలయాళ కంపోజర్ హేశమ్ అబ్దుల్ వహబ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. శర్వానంద్ మరోవైపు ÷ూరజీసలిజీ 36, ÷ూరజీసలిజీ 37 సినిమాలు కూడా చేస్తున్నాడు. ÷ూరజీసలిజీ 36కు అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా.. మాళవికా నాయర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుందని చెప్పారు.

# బ్రేక్ ఇచ్చిన హీరోతోనే మరోసారి కాంబినేషన్..

## ఈ సారి సక్సెస్ అయ్యేనా ??



శ్రీలీల టైమ్ టర్న్ అవుతుందా..? చాలా రోజుల తర్వాత తెలుగు ఇండస్ట్రీలో మళ్లీ ఈమెకు అవకాశాలు క్యూ కట్టబోతున్నాయా..? గుంటూరు కారం తర్వాత ఖాళీగా ఉన్న శ్రీలీలకు.. పాత పరిచయాలే హెల్ప్ అవుతున్నాయేమో అనిపిస్తుంది. కలిసొచ్చిన కాంబినేషన్‌లోనే మరో సినిమాకు రెడీ అవుతున్నారీ బ్యూటీ. మరి ఏంటది..? ఈ బ్యూటీ బిజీ అయ్యేదెప్పుడు..? గుంటూరు కారం తర్వాత ఊహించని విధంగా శ్రీలీల కెరీర్ నెమ్మదించింది. అప్పటి వరకు చేతినిండా సినిమాలున్న ఈ బ్యూటీకి.. సడన్ బ్రేకులు పడ్డాయి. పవన్ పొలిటికల్ బిజీ కారణంగా ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ లేట్ అవ్వడం.. విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి సినిమా నుంచి తప్పుకోవడంతో తమిళ ఇండస్ట్రీపై ఫోకస్ చేస్తున్నారు శ్రీలీల. పరిస్థితులు చూస్తుంటే ఉస్తాద్ ఇప్పట్లో మొదలవ్వడం కష్టమే. అలాగే విజయ్ సినిమాలో మిస్టర్ బచ్చన్ ఫేమ్ భాగ్య శ్రీ భోర్సేను తీసుకున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం తమిళంలో అజిత్‌తో ఓ సినిమాలో నటిస్తున్నారు శ్రీలీల. ఇలాంటి సమయంలో రవితేజ నుంచి ఈ బ్యూటీకి పిలుపు వచ్చిందని తెలుస్తుంది. మాస్ రాజా 75వ సినిమాలో ధమాకా కాంబో రిపీట్ కాబోతుంది. సామజవరగమన సినిమాకి రైటర్‌గా పనిచేసిన భాను భోగవరపు దర్శకత్వంలో రవితేజ ఓ సినిమా చేస్తున్నారు. సితార ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం 2025 సంక్రాంతికి విడుదల కానుంది. శ్రీలీల ఇందులో రవితేజకి జోడీగా నటించబోతున్నారు. ధమాకాతోనే ఈ భామ దశ తిరిగిపోయింది. కెరీర్ కష్టాల్లో ఉన్నపుడు.. సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ మాస్ రాజానే మరోసారి శ్రీలీలకు ఆఫర్ ఇస్తున్నారు.

# బచ్చలమల్లిగా అల్లరి నరేశ్



'ఆ ఒక్కటీ అడక్కు' తర్వాత హీరో అల్లరి నరేష్ తన తదుపరి ప్రాజెక్ట్‌పై దృష్టి పెట్టారు. అల్లరి నరేష్ అప్ కమింగ్ మూవీ 'బచ్చల మల్లి'లో ఇంటెన్స్ రోల్‌లో కనిపించబోతున్నారు. 'సోలో బ్రతుకే సో బెటర్' ఫేమ్ సుబ్బు మంగదేవి దర్శకత్వంలో.. 'సామజవరగమన, ఊరు పేరు భైరవకోన' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలను నిర్మించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తాజాగా మేకర్స్ విడుదల చేశారు. ల్లరి నరేష్ మునుపెన్నడూ చూడని మాస్ అవతార్‌లో మ్యాసీ హెయిర్, గడ్డంతో ఈ ఫస్ట్ లుక్‌లో కనిపిస్తున్నారు. నరేష్ ఇంటెన్స్ సీరియస్ లుక్‌లో రిక్షా మీద కూర్చుని సిగరెట్ తాగుతూ కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్‌లో బాణసంచా కాల్చడం, ఫెరోషియస్ దేవుళ్ల గెటప్‌లతో కూడిన కార్నివాల్‌ను గమనించవచ్చు. హై-వోల్టేజ్ ౣ÷ట్ సీక్వెన్స్ అన్నట్లుగా ఉన్న ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్ చూస్తుంటే.. 'బచ్చల మల్లి' సినిమా ఇంటెన్స్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ అనేది అర్థమవుతోంది. అల్లరి నరేష్ సరసన అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తోన్న ఈ సినిమాలో రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతున్న ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. 'సీతా రామం' ఫేమ్ విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా.. 'మానాడు, రంగం, మట్టి కుస్తి' చిత్రాలకు పనిచేసిన రిచర్డ్ ఎం నాథన్ డివోపీగా పని చేస్తున్నారు. ఛోటా కె ప్రసాద్ ఎడిటర్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. ప్రస్తుతం ఈ సినిమా ఆర్‌ఎఫ్‌సిలో వేసిన సెట్‌లో హీరో ఎమోషనల్ జర్నీ 1990 బ్యాక్ డ్రాప్ తాలుకూ సన్నివేశాలను చిత్రీకరణ జరుపుకుంటోంది. ప్రొడక్షన్ పనులు కూడా చివరి దశకు చేరుకున్నట్లుగా మేకర్స్ తెలియజేశారు.


# ఆ పని కోసం ఎల్లో గౌన్ అమ్మేసిన దీపిక..

## ఎంత డబ్బు వచ్చిందంటే



బాలీవుడ్ ప్రముఖ నటి దీపికా పదుకొణె ఇప్పుడు సినిమాల కంటే ఇతర విషయాలతోనే ఎక్కువగా వార్తల్లో నిలుస్తోంది. ఆమె ప్రస్తుతం గర్భంతో ఉంది. తన మొదటి బిడ్డ రాక కోసం ఎదురు చూస్తోంది. ఇటీవల జరిగిన లోకసభ ఎన్నికల్లో ఓటేయడానికి వెళ్లి బేబీ బంప్‌తో ప్రత్యక్షమైంది దీపిక. అయితే కొందరు జనాలు మాత్రం అది నిజమైన బేబీ బంప్ కాదని, ఆము సరోగసి విధానాన్ని ఎంచుకుందని అనుమానం వ్యక్తం చేశారు. అందులో ఏమాత్రం వాస్తవం లేదంటూ ఇటీవల మరోసారి బేబీ బంప్ తో దర్శనమిచ్చి ఫుల్ క్లారిటీ ఇచ్చింది. తన సొంత ఫ్యాషన్ బిజినెస్ 82 ఈస్ట్ ఆఫ్‌లైన్ స్టోర్‌లో షేర్ చేసిన ఈ ఫొటోల్లో దీపిక ఎల్లో కలర్ గౌన్ లో ఎంతో అందంగా మెరిసిపోయింది. ఫ్యాషన్ ప్రియులు కూడా దీపిక డ్రెస్ ను తెగ మెచ్చుకున్నారు. అయితే ఇప్పుడు ఆ దుస్తులను అమ్మేసిందీ బాలీవుడ్ నటి. సోమవారం (మే 27) తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఈ దుస్తులు అమ్మకానికి ఉందని చెబుతూ ఒక ఫోటోను పంచుకుంది దీపిక. ఆ ఫోటో షేర్ చేసిన 20 నిమిషాల్లోనే ఎల్లో గౌన్ ఏకంగా రూ. 34,000 అమ్ముడుపోయింది. దీంతో దీపిక వెంటనే ఎల్లో గౌన్ డ్రెస్ సోల్డ్ ఔట్ అని మరో ఫొటో షేర్ చేసింది

# చిరంజీవికి అరబ్ ఎమిరేట్స్ గోల్డెన్ వీసా



దేశంలో రెండు అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్‌ను అందకున్న మెగాస్టార్ చిరంజీవి ఇప్పుడు మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) గోల్డెన్ వీసాను ఆయన అందుకున్నారు. వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి యూఏఈ ప్రభుత్వం ఈ వీసాను అందిస్తుంది. తాజాగా దీన్ని అందుకున్న సినీ ప్రముఖుల లిస్ట్‌లో చిరు చేరారు. దీంతో ఆయనకు అభిమానులు శుభాకాంక్షలు చెబుతున్నారు. పెట్టుబడిదారులు, వ్యవస్థాపకులు, శాస్త్రవేత్తలు, నటులు, అసాధారణ ప్రతిభ కలిగిన గ్రాడ్యుయేట్లకు 10 ఏళ్ల కాలపరిమితితో యూఏఈ ఈ ప్రత్యేక వీసాలను అందిస్తోంది. ఇంతకుముందు.. చిత్ర పరిశ్రమకు చెందిన రజనీకాంత్, షారుక్ ఖాన్, అల్లు అర్జున్, దుల్కర్ సల్మాన్, త్రిష, అమలాపాల్, మోహన్‌లాల్, మమ్ముట్టి, టొవినో థామస్ వంటి స్టార్‌లకు గో÷-డలెన వీసాలను ఇచ్చారు. ప్రస్తుతం చిరంజీవి విశ్వంభర చిత్రంలో నటిస్తున్నారు. వశిష్ట దర్శకత్వంలో సోషియో ఫాంటసీ చిత్రంగా ఇది రూపొందుతోంది. రూ. 200 కోట్లతో యు.వి క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్నారు. ఇందులో ఐదుగురు హీరోయిన్లు ఉన్నట్లు టాక్.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com